# చంద్రగిరిలో భారీగా గంజాయి పట్టివేత

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరి సమీపంలోని ఎం.కొంగరవారిపల్లి జగనన్న కాలనీలో గంజాయి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయన సమాచారం ఆదివారం పోలీసులు, రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. సీఐ సుబ్బరామిరెడ్డి వివరాల మేరకు వైజాగ్‌కు చెందిన స్వామిరెడ్డి, బేబీ గంజాయిని తిరు



పతికి చెందిన రమ్య సహకారంతో అమ్మకాలు చేస్తున్నారు. బేబీ 22కిలోలగంజాయిని వైజాగ్ నుంచి తిరుపతికి తీసుకొచ్చారు. తిరుచానూరు చెందిన నరసింహ, కార్తీక్, ప్రవీణ్, మణికంఠ, ఉత్తరప్రదేశ్‌కు చెందిన అబ్దుల్ కలాం గంజాయిని కొనుగోలు చేయడానికి కొంగరవారిపల్లికి చేరుకున్న పోలీసులు వీరిపై దాడి చేసి 25 కేజీల గంజాయితో పాటు, బైకు, రెండువేల వంద రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ రూ.3.82లక్షలు ఉంటుందని తెలిపారు. వారిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.


18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

సోమవారం | 11 నవంబర్ 2024 | పేజీలు 9


# పార్టీ విధేయురాలికి పట్టం



కటారి హేమలతకు చిత్తూర్ అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్

**పార్టీ కోసం పనిచేసిన వారిలో చిగురిస్తున్న ఆశలు**

**చిత్తూర్ అర్బన్ డెవలప్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తా... చైర్ పర్సన్ కటారి హేమలత**

పార్టీ కోసం కష్టపడి పని చేసిన ఏ ఒక్కరిని విస్మరించకుండా వారికి సముచిత న్యాయం కల్పించడమే తెలుగుదేశం పార్టీ ప్రధాన కర్తవ్యంగా భావించిన పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్తూరు మాజీమేయర్ కటారి హేమలతకు చిత్తూర్ అర్బన్ డెవలప్మెంట్ చైర్‌పర్సన్‌గా నియమించి సముచిత న్యాయం చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా కటారి హేమలత మామ దివంగత కటారి మోహన్ పార్టీకి సేవలందించారు.

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చిత్తూరు నందు పార్టీని బలోపేతం చేసినందుకు ఆయన అప్పట్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో ఎదురు నిలబడ్డారు. ఆ నేపథ్యంలోనే అప్పటి ఎమ్మెల్యే సీకే.బాబుతో విభేదించారు. అనంతరం జరిగిన పరిణామాల్లో కటారి మోహన్‌పై హత్యాయత్నం చోటుచేసుకుంది. ప్రజల గుండెల్లో సౌమ్యుడిగా పేరొందిన మోహన్‌కు అండగా ప్రజలు, పార్టీ నిలబడ్డారు. ఆ నేపథ్యంలోనే సీకే.బాబుపై హత్యాయత్నం కేసులో కటారిమోహన్ ప్రధాన నిందితుడిగా ఉంటూ కొద్దికాలం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. తదుపరి జరిగిన పరిణామాలతో తెలుగుదేశం పార్టీ తరపున కటారి మోహన్ భార్య కటారి అనురాధకు చిత్తూరు కార్పొరేషన్ కార్పొరేటర్‌గా అవకాశం ఇవ్వడంతో ఆమె గెలుపొంది నగర్ పాలక సంస్థ తొలి మేయరుగా బాధ్యతలు నిర్వహించారు. చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్‌గా ఉన్న కటారి అనురాధ ఆమె భర్త జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కటారి మోహన్‌ను ఆయన సొంత బామ్మర్ది కుటుంబ తగాదాలతో చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ కార్యాలయంలోనే హత్య చేయడం తదుపరి ఆయన వారసుడిగా కటారి ప్రవీణ్‌ను తెలుగుదేశం

మిగతా 2లో

# పేట్రేగిపోతున్న ఇసుక దొంగలు

**ఇసుకాసురుల కబంధహస్తాల్లో స్వర్ణముఖి విలవిల**

**64 జీఓ అబాసు పాలు... స్వర్ణముఖికి చెద..?**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం మారినా తీరు మారలేదు. అధికారంలో ఎవరున్నా ఇసుక దోపిడీ యధేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. తిరుపతి జిల్లా, చిట్టమూరు మండలం మెట్టు సమీపంలోని స్వర్ణముఖి నదిలో ఇసుక దొంగలు రోజురోజుకు పేట్రేగిపోతున్నారు. విచ్చలవిడి తవ్వకాలతో ఇసుకను తరలిస్తున్నారు. ఎక్కడా అధికారిక రీచ్‌లు లేకపోయినా స్వర్ణముఖి విస్తరించి ఉన్న పలు ప్రాంతాల నుండి రాత్రులలో జేసీబీలతో తవ్వి లారీల్లో, పగలు కూలీలతో ట్రాక్టర్లకు నింపి ఇసుకను అక్రమంగా తరలించేస్తున్నారు. ఇసుకాసురుల కబంధహస్తాల్లో స్వర్ణముఖికి చెదపట్టి కుచించుకుపోవడంతో స్థానిక రైతాంగం, ప్రజలు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ప్రజా సంఘాలు, ప్రకృతి, పర్యావరణ ప్రేమికులు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వర్ణముఖి నుండి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేసిన సమాచార హక్కు చట్టం న్యాయ పోరాట కమిటీ రాష్ట్ర వైస్



ప్రెసిడెంట్ షేక్‌జిలాని భాషా, పలుప్రాంతాల వారు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

బంగారం కన్నా ఇసుక ప్రియం కావడం చెన్నైలో లారీ ఇసుక రూ.80వేల నుంచి లక్షన్నర దాకా పలుకుతుండడంతో కూటమి నాయకుల అండదండలతో కొందరు రంగంలోకి దిగి ఇసుక స్మగ్లింగ్ పగ్గాలు చేతికి తీసుకున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక నేతలకు తగినట్లుగా శాంత పరిచి వందల కోట్ల ఇసుక దోచేసేందుకు ప్రణాళికలు రూపొందించి నిత్యం ఇసుకను యదేచ్ఛగా తరలిస్తున్నారని ఆరోపించారు. జీవో నెంబర్ 64 ప్రకారం ప్రజా అవసరాలకు అందుబాటులో ఇసుకను అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ప్రాంతాలకు చెందిన వారు మాత్రమే తరలించాల్సి ఉన్నా మెట్టు వద్ద స్వర్ణముఖిని వ్యాపార కేంద్రంగా మార్చేసి వంద లాది ట్రాక్టర్లుతో నిత్యం తడ, సూళ్లూరుపేట, ఆరంభాకం, పన్నంగాడు తదితర ప్రాంతాలకు తరలించేస్తున్నారన్నారు. ట్రాక్టర్ల ద్వారా ఆయా ప్రాంతాల్లో ఇసుకను డంప్ చేసి,లారీల ద్వారా చెన్నై, బెంగళూరు ప్రాంతాలకు తరలించి అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి.

**విచ్చలవిడి తవ్వకాలతో కొల్లగొడుతున్న ఇసుక...**

చిట్టమూరు మండలంలోని మెట్టు వద్ద నదిలో భారీ ఎత్తున అక్రమఇసుక తవ్వకాలు చేపట్టారు. గత నెల రోజులకు పైగా ఇసుకతవ్వకాలను ప్రారంభించి, తరలిస్తున్నారు. నదిలో 2 కిలోమీటర్ల మేర అంతర్గతంగా గతంలో వేసిన గ్రావెల్ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి మరీ ఇసుక తరలిస్తున్నారు. స్వర్ణముఖి విస్తరించి ఉన్న పలు ప్రాంతాలను కేంద్రాలుగా చేసుకుని రాత్రి సమయాల్లో హిటా చీ,జేసీబీలు నిరంతరాయంగా పని చేస్తున్నాయి. టిప్పర్లు,టర్బో లారీలు, ట్రాక్టర్లు బారులు తీరి ఉంటున్నాయని విమర్శిస్తున్నారు. ఇక్కడ ఇసుక నింపుకుని తమకు

మిగతా 2లో

# రెండవసారి భానుప్రకాష్ రెడ్డి నియామకం అభినందనీయం

**ఆత్మీయ సన్మాన సభలో ఎమ్మెల్యేలు నాని, మురళీ వెల్లడి**

**మరణించేంతవరకు శ్రీవారికి సేవ చేస్తా బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ పాలక మండల సభ్యులుగా రెండవసారి భాను ప్రకాశ్ రెడ్డి నియామకం కావడం ఎంతో సంతోషదాయకమని, అభినందనీయమని స్వామి సేవలో మరింత శ్రమిస్తూ టిటిడి ప్రతిష్టను ఇనుమడింపజేయాలని చంద్రగిరి పూతలపట్టు ఎమ్మెల్యేలు పులివర్తి నాని, డాక్టర్ కలికిరి మురళీమోహన్ తెలిపారు. ఆదివారం మహతి కళా క్షేత్రంలో భాను ప్రకాష్ రెడ్డికి ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. తిరుమలే శ్రీవారి పాదాల చెంతనున్న తిరుపతి నగరానికి సమీపంలోని చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధితోపాటు నియోజక వర్గ పరిధిలోని టిటిడి ఆలయాల అభివృద్ధికి భాను ప్రకాష్ రెడ్డి సహకారం అందించాలని ఎమ్మెల్యే నాని తెలిపారు. జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ కాణిపాక వినాయక స్వామి ఆలయం మరింత అభివృద్ధి పథంలో నడవాల్సిన అవసరం ఉందని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలిగిరి మురళీమోహన్ తెలిపారు. కాణిపాకం ఆలయానికి సహృదయంతో టిటిడి నిధులు కేటాయించి ఆలయ అభివృద్ధికి భాను ప్రకాష్ రెడ్డి తనవంతుకృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేలు కూటమి నాయకులతో కలిసి భాను ప్రకాష్ రెడ్డిని ఘనంగా సత్కరించి అభినందించారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వర స్వామికి సనాతన ధర్మంలో ఎక్కడ ఎప్పుడు అపచారం

మిగతా 2లో

## చెరువులోపడి ఇద్దరు అయ్యప్ప మాలదారుల మృతి

4లో

## తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదు..

కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి

వివరాలు 7లో

## పార్టీ విధేయురాలికి పట్టం

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ నగర అధ్యక్షునిగా పార్టీ నియమించింది. ఆ నేపథ్యంలోనే కటారి అనురాధ స్థానంలో ఉప ఎన్నికలు జరగడంతో అందులో కటారి ప్రవీణ్ సతీమణి కటారి హేమలతను కార్పొరేటర్‌గా గెలిపించి ఆమెను నగరపాలక సంస్థ రెండవ నేరుగా పార్టీ అధిష్టానం నియమించింది. ఆ సమయంలోనే ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా తో కటారి హేమలత భర్త కటారి ప్రవీణ్ అకాల మరణం చెందడంతో హేమలతను నగర అధ్యక్షులుగా నియమించింది పార్టీ. అప్పటినుండి ఇప్పటివరకు కటారి హేమలత తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ గత ప్రభుత్వంలో పార్టీ పక్షాన ఉంటూ అనేక కేసులను ఎదుర్కొన్నారు. అలాగే ఆమె సేవలను గుర్తించిన అధిష్టానం అధికారం చేపట్టిన తర్వాత హేమలత ను రాష్ట్ర పర్యటక శాఖ డైరెక్టర్ గా నియమించింది. అయితే కటారి హేమలత ఆ పదవిపై ఆసక్తి చూపకపోవడం చిత్తూరు నియోజకవర్గంలో కటారి వర్గం కొంతమేరకు అసహనంగా ఉండిపోయారు. పార్టీ ఉన్నత నాయకత్వం కటారి హేమలత గురించి అయిష్టానంతో ప్రత్యేకంగా ప్రస్తావించడంతో చివరకు రాష్ట్రవ్యాప్తంగా నామినేటెడ్ పోస్టుల రెండవ జాబితాలో కటారి హేమలత ను చిత్తూర్ అర్బన్ డెవలప్మెంట్ చైర్పర్సన్‌గా నియమించడం జరిగింది. దీంతో చిత్తూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానంపై సముచిత న్యాయం చేస్తారని ఆశలు చిగురించాయి. కటారి హేమలతను చిత్తూరుఅర్బన్ డెవలప్మెంట్ చైర్పర్సన్‌గా నియమించడంతో చూడ పరిధిలో చిత్తూరు, గుడిపాల గంగాధర నెల్లూరు, ఎస్ఆర్ పురం కార్వేటినగరం, వెదురుకుప్పం, ఐరాల, తవణంపల్లి, పెనుమూరు, పాలసముద్రం, పీలేరు, సదుం, సోమల, చౌడేపల్లి, పులిచెర్ల, రొంపిచర్ల, కలికిరి, గుర్రంకొండ నిమ్మనపల్లి, కలకడ మండలాలు ఉంటాయి. ఈ మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పుంజుకోనున్నాయి.

**అధిష్టాన నమ్మకాన్ని వమ్ము చేయను... చూడ చైర్మన్ కటారి హేమలత..** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై నమ్మకం ఉంచి తనకు చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ చైర్పర్సన్‌గా అవకాశం కల్పించారని ఆయన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం అర్బన్ డెవలప్మెంట్ పరిధిలోని మండల అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తానని అర్బన్ డెవలప్మెంట్ చైర్పర్సన్ కటారి హేమలత పేర్కొన్నారు. ఉమ్మడి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన రెండవ నామినేటెడ్ పోస్టుల భర్తీలో చిత్తూరు మాజీ మేయర్, నగర పార్టీ అధ్యక్షురాలు కటారి హేమలతకు చిత్తూర్ అర్బన్ డెవలప్మెంట్ చైర్పర్సన్‌గా ప్రకటించడం జరిగింది. హేమలతను అర్బన్ డెవలప్మెంట్ చైర్పర్సన్‌గా నియమించడంతో ఆమెకు అభినందనలు వెలువెత్తుతున్నాయి. పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆయన తండ్రి గురజాల చెన్నకేశవులు, పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, జిల్లా తెలుగుదేశం పార్టీ యాదవ సాధికారత అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, 32వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి, మాజీ కార్పొరేటర్లు కోలా కిరణ్ కుమార్, ప్రమీల ఆనంద్,కమల ప్రసాద్ ,గుణశేఖర్ తదితరులు అభినందించారు.

ఈ సందర్భంగా చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ చైర్పర్సన్ కటారి హేమలత మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, పార్టీ శాసనసభ్యుల సహకా రంతో అర్బన్ డెవలప్మెంట్ లోని మండలాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని అన్నారు. పార్టీ కోసం పనిచేసిన ఏ ఒక్కరిని విస్మరించదు అనేందుకు ఉదాహరణ తనకు లభించిన అర్బన్ డెవలప్మెంట్ చైర్పర్సన్ పదవి నే అని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర నాయకులకు శాసనసభ్యులకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, కటారి యువసేనకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు మినిమం టైంస్కేల్ వర్తింపచేయాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** జిల్లా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పలమనేరు డివిజన్ స్థాయి సమావేశము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిల్లా చైర్మన్ పి.బి.బాలసుబ్రమణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జ్ఞాన శేఖర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు



మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని హెచ్.ఆర్.ఏ పాలసీ అమలు చేయాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఔట్సో ర్సింగ్ ఉద్యోగికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 25 లక్షలు మంజూరు చేయాలని వీటన్నిటిని అమలు చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు. అనంతరం డివిజన్ కమిటీ ఏర్పాటు పలమనేరు డివిజన్ నూతన కమిటీకి చైర్మన్‌గా సి.ప్రశాంత్ కుమార్ (రాజా)(పలమనేరు పురపాలక సంఘం) ప్రధాన కార్యదర్శిగా ఎస్.జనార్ధన్ (వెటర్నరీ డిపార్ట్మెంట్) వైస్ చైర్మన్‌గా హరికృష్ణ,( సాంఘిక సంక్షేమ శాఖ) ట్రెజరర్‌గా ఎస్.కిరణ్ కుమార్ పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ సంయుక్త సెక్రటరీగా వి.ప్రసాద్ పలమనేరు పురపాలక సంఘం కమిటీ సభ్యులుగా ఎన్ను కోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంట్రాక్టు, ఔటసోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రామమూర్తి, జిల్లా కోశాధికారి యం.రెడ్డి గోపాల్,డివిజన్ పరిధిలోని మునిసిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, సోషల్ వెల్ఫర్ డిపార్ట్మెంట్, వెటర్నరీ డిపార్ట్మెంట్, హౌసింగ్ శాఖ, బిసి వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ఖాదీ అండ్ విలేజ్ బోర్డు శాఖలతో పాటు పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ లు మారుతున్న తమ తలరాతలు మారలేదన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందిని ఆదుకోవాలని తెలిపారు. మాజీవితాలలో వెలుగులు నింపాలన్నారు.

## పింఛన్‌దారుల సమస్యలు పరిష్కరించాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు గురు రాజారావు ప్రభుత్వానికి



విజ్ఞప్తి రాష్ట్రంలోని 3 లక్షల మందికి సర్వీస్ పెన్షనర్లు ఫ్యామిలీ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగులు సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురు రాజా రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గురు రాజారావు మాట్లాడుతూ పెన్షనర్లకు ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు పెన్షన్లు చెల్లించాలన్న సంఘాలు విజ్ఞప్తిని రాష్ట్ర ముఖ్యమంత్రి పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు జూలై 2018 నుండి జూలై 2023 వరకు చెల్లించవలసిన డిఏ, డిఆర్ బకాయిలు జనవరి 2020 జూలై 2020, జూలై 2021 మూడు వాయిదాలు మినహా చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 11వ పిఆర్సి బకాయిలు ఏప్రిల్‌లో 2020 నుండి డిసెంబరు 2021 చెల్లించ లేదని తెలిపారు. గత5 సంవత్సరాలలో వేలాది మంది పెన్షనర్లు బకాయిలు తీసుకోకుండానే మరణించారని కనీసం మరణించిన వారి వారసులకు ఈనాటికిడి ఆర్ పి ఆర్ సి,బకాయిలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రస్తుత ముఖ్యమంత్రి పెన్షనర్ల పట్ల మానవతా దృక్పథంతోఆలోచించి బకాయిలు చెల్లించడానికి ఏర్పాట్లు చేసినట్లయితేపెన్షనర్ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నట్లు అవుతుందని తెలిపారు. 11వ పిఆర్సిలో కోల్పోయిన అడిషనల్ క్వాంటం శాతాన్ని పునరుద్ధరించాలనిఅన్నారు. అనారోగ్యంతో చికిత్స చేయించు కున్న పెన్షనర్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన మెడికల్ బిల్లులు చెల్లించడానికి తగు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, గౌస్, వీరభద్ర, గౌతు, బాలసుబ్రమణ్యం, అక్బర్ బాషా, గురుస్వామి నాయుడు, మోహన్, స్వామినాథన్, సుబ్రహ్మణ్యం రెడ్డి, జక్రియ, చక్రపాణి శెట్టి, మస్తానీ, సులోచన, సరస్వతమ్మ, నాగభూషణమ్మ, వెంకటేష్, మధు, వినాయకం, సాంబయ్య, రెడ్డప్ప, సోమశేఖర్ పాల్గొన్నారు.

## రెండవసారి భానుప్రకాష్ రెడ్డి నియామకం అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి)



జరిగినని, భక్తితో మరణించేంతవరకు స్వామికి సేవ చేస్తానని సన్మాన గ్రహీత టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. వెంకటేశ్వర స్వామితో సరి తూగే ఆలయం విశ్వంలో వేరే దేవుడు లేరని లేదని పురాణాలు చెబుతున్నాయన్నారు. అలాంటి శ్రీవారికి ఎవరు అపచారం చేయరాదని సూచించారు. వెంకటేశ్వర స్వామి సాలిగ్రామ స్వరూపమని, ప్రతి చెట్టు పుట్ట హరి నామ సంకీర్తనలతో మారుమోగుతున్నాయన్నారు. ఎన్నో జన్మల పుణ్యఫలం లభిస్తే గాని శ్రీవారు దర్శనం దొరకదని అలాంటి శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదన్నారు. అలాంటి దేవ దేవుడి సేవలో తనకు



అవకాశాలు లభించడం పూర్వజన్మ సుకృతం అన్నారు. తనకు టీటీడీ పాలకమండలి సభ్యులుగా అవకాశం కల్పించిన కేంద్రంలోని నడ్డా, బండి సంజయ్, కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, తనపై విశ్వాసంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించారని, రాబోవు రోజుల్లో స్వామి వారికి సేవకుడిగా ఉంటానని తెలియజేశారు. రాబోవు రోజుల్లో శ్రీవారికి సేవకుడుగా పనిచేస్తానని, తన మిత్రబృందం ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, రాష్ట్ర నేత కోల ఆనంద్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, బిజెపి నాయకులు అజయ్ కుమార్, వరప్రసాద్, ముని సుబ్రహ్మణ్యం, డాక్టర్ పిసిరాయలు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఎన్.వి.ప్రసాద్, గుండాల గోపీనాథ్ రెడ్డి, డాక్టర్ పెనుబాల చంద్రశేఖర్, పొనగంట భాస్కర్, డాక్టర్ దగ్గుపాటి శ్రీహర్షరావు, టిడిపి రూరల్ మండలాధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, పలువురు రాజకీయ ప్రముఖులు గజ మాలలతో సత్కరించి జ్ఞాపకాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిట్టమూరులో పేట్రేగిపోతున్న ఇసుక దొంగలు

(మొదటిపేజీ తరువాయి)

అనువైన ప్రాంతాల్లో డంప్ చేసి అక్కడి నుండి బయట ప్రాంతాలకు తరలిస్తున్నారన్న ఆరోపణలు చేస్తున్నారు.

**ఇసుకను దోచి 50 కోట్లు మింగేశారు..?** చిట్టమూరు మండలం మెట్టు, స్వర్ణముఖి విస్తరించిన పలు ప్రాంతాల నుండి చిట్టమూరు మీదుగా కనీసం 5 నుండి 10 లారీలు రోజుకు రెండు ట్రిప్పులు నెల రోజులుగా 500లారీలకు పైగా ఇసుకను బయట ప్రాంతాలకు తరలించి 50కోట్లకు పైగా దోపిడీ సంపదను జేబులు నింపుకుంటున్నట్లు కూడా ఆరోపిస్తున్నారు.చెన్నైలోని రెడ్ హిల్స్ ప్రాంతానికి చేరుతున్న లారీ లోడ్ ధర అక్కడ 80 వేలకు పైగా ఉందని, నిర్మాణాల్లో పూత పనికి వినియోగించే సన్నటి ఇసుక ధర లక్ష నుండి లక్షన్నర వరకు పలుకుతుండటంతో అక్రమార్కునే ధ్యేయంగా ఇసుక దొంగలు అడ్డూ.అదుపు లేకుండా ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**తెర వెనుక బడా నేత...** స్వర్ణముఖి నది నుండి ఇసుక అక్రమ దందా వ్యవహారంలో ఓ బడా నేత తెర వెనుక ప్రధాన పాత్ర వహిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.వ్యవస్థలను శాసించే నేత కావడంతో ప్రశ్నించాల్సిన అధికారులు ఏమి చేయలేక సందిగ్ధంలో పడ్డారు. దీంతో అడిగేదెవడ్రా అంటూ అక్రమార్కులు ఇష్టారీతిగా ఆడిందే ఆట, పాడిందే పాటగా కొనసాగుతోంది. ఈ ప్రాంత నేతలకు ప్రత్యక్షంగా ప్రమేయం లేకపోయినా పంచుతున్న వాటాలతో తలొంచినట్లు కూడా ప్రచారం ఉంది. ఇసుక తమిళనాడుకు తరలే మార్గాల్లోని అధికారులు అభ్యంతరం చెప్పకుండా పర్సెంటేజీలు ఖరారు చేసినట్టూ ప్రచారం జరుగుతోంది.అధికార కూటమిలో బడా నేత కావడంతో తిరుపతి జిల్లా యంత్రాంగం సైతం గట్టిగా వ్యవహరించడం లేదంటున్నారు.

**ఇసుక దందాపై నోరు విప్పని స్థానిక నేతలు..?** ప్రతిపక్ష వైసీపీ అధికారంలో ఉండగా మండల స్థాయి ప్రధాన నేతగా పేరొందిన ఒకరు నాటి పాలనలో స్వర్ణముఖి నదిలో ఇష్టారీతి తవ్వకాలు, ఇసుక



దోపిడీతో ఈ ప్రాంత రైతాంగం, ప్రజలకు అవసరమైన భూగర్భ జలాలు అడగంటి భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని నిరసనలు,ఆందోళన లు చేపట్టి అధిష్టానం నుండి అవమానానికి గురై వైసీపీ నుండి ఎన్నికల ముందు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ ప్రాంతానికి చెందిన ఆరు పంచాయతీల ప్రజలు పార్టీల కతీతంగా ఒక్కటై ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళనలు, ధర్నా కార్యక్రమాలను చేపట్టి ఇసుక దోపిడీని అరికట్టాలని ఎలుగెత్తి చాటారు.కాగా నెల రోజులు గా ప్రస్తుతం స్వర్ణముఖిలో గతం కంటే విచ్చలవిడిగా ఇసుక తరలి వెళ్ళిపోతున్నా నేతలెవరూ నోరు మెదపకపోవడం చర్చనీయాంశమైయింది.గత పది రోజుల క్రితం కొందరు అడ్డుకుని రెవిన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. వాహనాలను అదుపులోకి తీసుకున్న అధికారులు అరగంటలైనా కాకముందే వదిలేశారంటే ఇసుక దోపిడీ వెనకున్న పవర్ ఏ పాటిదో ఇట్టే అర్థమవుతోంది.ఇదే అంశంపై స్పందించాల్సిన వారు అప్రమత్తమై కఠినంగా వ్యవహరించక పోతే కూటమి ప్రభుత్వం మీద కూడా ఇసుక మచ్చ పడే అవకాశం ఉంది.ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.త్వరలో ఇసుక దందాపై మరో సమగ్ర కథనం.

## సీఆర్ రాజన్‌కు ఘన సన్మానం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** టీడీపి కూటమి ప్రభుత్వం 2024 సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించడానికి విశేష కృషి చేసిన నాయకులను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడంలో భాగంగా కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు టిడిపి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సిఆర్.రాజన్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు. ఇందులో భాగంగా ఆదివారం నగరంలోని స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, వన్నియకు సంఘం నాయకులు విజయ్ కుమార్, జిల్లా వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్, యువరాజులు నాయుడు, కుమార్, రఘు, సురేష్ తదితరులు నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సిఆర్ రాజన్‌ను ఘనంగా సన్మానించారు.



## బాలసుబ్రహ్మణ్యంకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్య పాళెం పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కయ్యూరు బాలసుబ్రమణ్యంకు రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. విజయవాడ ఏ-కన్వెన్షన్‌లో సోమవారం జరిగే జాతీయ విద్యాదినోత్సవం పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతులు మీదుగా ఈ పురస్కారం అందుకోనున్నారు. వినూత్న బోధన. కళలద్వారా ఉత్తమ శిక్షణ. సాహితీ. సామాజిక సేవలను గుర్తించి ఈ పురస్కారం బాలసుబ్రహ్మణ్యంకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ఇస్తున్నారు. ఈ పురస్కారం రావడం చాలా సంతోషంగా ఉందని బాలసుబ్రహ్మణ్యం అన్నారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన కయ్యూరు బాలసుబ్రహ్మణ్యంను పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు.



## సీఆర్ రాజన్‌కు తెలుగు తమ్ముళ్లు అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్‌ను తెలుగు తమ్ముళ్లు అభినందనలు తెలిపారు. తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పాటకం వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం సిఆర్ రాజన్ నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సిఆర్ రాజన్ మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేస్తూ తనకు వన్నెకల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కరాటే చంద్ర, కోదండ, రామయ్య, జయచంద్ర నాయుడు, రమేష్ యాదవ్, అశోక్ పాల్గొన్నారు.



## కిడ్నాప్, హత్య కేసులో పదిమంది అరెస్ట్

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం, జయంపు గ్రామంలో ఇటీవల జరిగిన కిడ్నాప్ అండ్ మర్డర్ కేసును పోలీసులు ఛేధించారు. వెంకటగిరి సర్కిల్ పోలీసు స్టేషన్లలో మీడియాకు గూడూరు డిఎస్పీ రమణకుమార్ వివరాలు తెలిపారు. కిడ్నాప్ అండ్ మర్డర్‌కు శివారెడ్డి, జనార్ధన్, ఆలం లక్ష్మయ్య కుటుంబాల మధ్య పాత తగాదాలే కారణమన్నారు. లక్ష్మయ్యను హతమార్చడానికి జనార్ధన్ కొడుకు కళ్యాణ్ తిరుపతి నుండి సుఫారీ ఇచ్చి మనుషులను పిలిపించాడు. సుఫారీహత్యకు కళ్యాణ్‌తోసహా మొత్తం 10 మంది ప్లాన్ వేసి లక్ష్మయ్యను కిడ్నాప్ చేసి తీవ్రంగా గాయపరిచారు. ముద్దాయిలు లక్ష్మయ్య చేతి వేళ్ళు కత్తిరించి, ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేసి గ్రామశివారు ప్రాంతంలో పడేశారు. స్థానికులు సమాచారంతో బాలాయపల్లి పోలీసులు క్షతగాత్రుడిని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. క్షతగాత్రుడిని మెరుగైన చికిత్సకోసం నెల్లూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో లక్ష్మయ్య మృతిచెందాడు. కేసునమోదు చేసిన పోలీసులు విచారణ అనంతరం ఆదివారం వెంకటగిరి రైల్వేస్టేషన్ సమీపంలో ముద్దాయిలను అరెస్ట్ చేశారు. ముద్దాయిలను కోర్టులో హాజరుపర్చి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామన్నారు.



## నూతన దంపతులకు డాలర్ ఆశీర్వాదం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆదెం యశ్వంత్ రెడ్డి, దీప దంపతులను డాలర్స్ గ్రూపు చైర్మన్ సి.దివాకర్ రెడ్డి ఆశీర్వదించారు. చందన్ ఆహ్వానం మేరకు ఆదివారం నగర పరిధిలోని గంగారాం ఫంక్షన్ హాల్‌లో జరిగిన యశ్వంత్ రెడ్డి దీప వివాహ రిసెప్షన్‌కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి డాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడమే యుటిఎఫ్ లక్ష్యం

### మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రమణ్యం



**తడ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈరోజు సూళ్లూరుపేటలోని సత్యసాయి కళ్యాణ మండపంలో తడ, సూళ్లూరుపేట, దొరవారి సత్రం మండలాల యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక జిల్లా కార్యదర్శి కావూరు ప్రభాకర్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రమణ్యం విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ నిరంతరం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పోరాటమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 50సంవత్సరాల యుటిఎఫ్ ప్రస్థానంలో ఎందరో త్యాగధనుల ఫలితంగా ఉపాధ్యాయులకు అనేక రకాల సౌకర్యాలు సమకూరాయని, వాటిని కాపాడుకోవడంతో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ఉపాధ్యాయులకు అమలయ్యే విధంగా యుటిఎఫ్ చూడాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు రిటైర్ అయిన పిదప సౌకర్యవంతమైన జీవితాన్ని గడపడానికి వీలుగా ఇప్పుడున్నటువంటి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని, కొనసాగించాలని, అదేవిధంగా ఉపాధ్యాయులకు అమలవుతున్న సౌకర్యాలను కొనసాగించడానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. పూర్వ రాష్ట్రప్రధాన కార్యదర్శి బాబురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా విధానాలు మారలేదని, ప్రభుత్వ విధానాల ఫలితంగా విద్యారంగ వ్యవస్థ చిన్నాభిన్నమవుతున్నదని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి యుటిఎఫ్ కార్యకర్తలు ముందు నిలబడాలన్నారు. రాష్ట్రకార్యదర్శి ఎస్ఎస్.నాయుడు మాట్లాడుతూ యుటిఎఫ్ ఒకపక్క ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తూనే, విద్యారంగాన్ని కాపాడుకోవడానికి అనేక రకాలైన కార్యక్రమాలను నిర్వహిస్తోందని, అందులో భాగంగానే యుటిఎఫ్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవసంబరాల పేరుతో క్రీడాపోటీలు, సైన్స్ ప్రయోగాల పోటీలు, వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తూ, ఉపాధ్యాయులను చైతన్యం చేయడంతో పాటు, సామాజిక స్పృహ కలిగిన వారిగా తీర్చిదిద్దడంలో యుటిఎఫ్ ప్రధానపాత్ర పోషిస్తున్నదన్నారు. ఈ స్వర్ణోత్సవ సంబరాల మహాసభల్లో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు శేఖర్, మహిళా కమిటీ కన్వీనర్ సునీల, జిల్లా కార్యదర్శులు మోహన్‌బాబు, పద్మజ, వెంకటకృష్ణ, ప్రభాకర్, రామ్మూర్తి, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు. మూడు మండలాలు నూతన కమిటీల ఎన్నికల్లో సూళ్లూరుపేట మండలం నుండి అధ్యక్ష ప్రధానకార్యదర్శులు శ్రీనగరం రామమూర్తి, ప్రధాన కార్యదర్శి చైనీ జనార్ధన్, తడ మండలం నుండి అధ్య క్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి నగరంరవికుమార్, దొరవారి సత్రం మండలం నుండి అధ్యక్షులు దిలీప్‌కుమార్, ప్రధాన కార్యదర్శి హుస్సేన్ భాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## హైందవ సన్నాహక సమావేశం జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విజయవాడ జనవరి 5. తేదీన జరుగుహైందవ శంఖారావం బహిరంగ సభకు సంబంధించి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి డివిజన్ శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కెవి.పురం మండలాలలు కార్యకర్తలతో సన్నాహక సమావేశం ఆదివారం శ్రీసరస్వతి శిశు మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతి విభాగం ప్రముఖ్ మల్లికార్జున మాట్లాడుతూ గత 77 సంవత్సరాలుగా దేవాలయాలను ప్రభుత్వ నిర్వహణలో ఉంచుకొని రాజకీయ పదవులకు పునరావాసాలుగా. వ్యాపార కేంద్రాలుగా మార్చుతూ ఆధ్యాత్మిక విలువలకు తిలోదకాలు వదులుతున్నవని ఇతర మతాలు మాదిరిగా హిందూ దేవాలయాలను స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థలకు అప్పగిస్తూ చట్ట సవరణ చేయాలని విశ్వహిందూ పరిషత్ ఒక జాతీయోద్యమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. విజయవాడ సభకు జన సమీకరణకు సంబంధించి ప్రణాళికలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహ పీవి సుబ్రహ్మణ్యం రెడ్డి. విశ్వహిందూ పరిషత్తు సంయోజకులు శశాంక్. అంజూరు బాలసుబ్రమణ్యం. ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు ముఖ్య బాధ్యులు పాల్గొన్నారు.





## రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా హుస్సేన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రెవెన్యూ అసోసియేషన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా ఎస్ఎం.హుస్సేన్ తహసిల్దార్, సదుం ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం స్థానిక రెవిన్యూ అసోసియేషన్ భవన్‌లో రెవెన్యూ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలకు నామినేషన్లను స్వీకరించారు. ఈ క్రమంలో ఒక్కో పోస్టుకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలయ్యాయి. ఆయా పోస్టులకు నామినేషన్లు దాఖలు చేసిన వారిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. జిల్లా నూతన అధ్యక్షులు హుస్సేన్, అసోసియేట్ అధ్యక్షులుగా జిపి.పార్థసారథి తహసీల్దార్, యాదమరి, ఉపాధ్యక్షులుగా ఇబ్రహీం ఆర్ఎస్డిటి, తహసిల్దార్ కార్యాలయం, సోమల, విఎం.సరిత డిప్యూటీ తాసిల్దార్, కలెక్టర్ కార్యాలయం, చిత్తూరు, అశోక్ హెచ్డిటి, రామకుప్పం, కోశాధికారిగా పన్నీర్‌సెల్వం ఆర్ఎస్డిటి, తహసిల్దార్ కార్యాలయం, రామకుప్పం, ప్రధానకార్యదర్శిగా సుధాకర్ తహసిల్దార్, తవణంపల్లి సంయుక్తకార్యదర్శులుగా చంద్రశేఖర్ ఆర్ఎస్డిటి, శాంతిపురం, కిరణ్ కుమార్ హెచ్డిటి, పులిచెర్ల, జీవరత్నం ఆఫీస్ సబార్డినేట్, తహసిల్దార్ కార్యాలయం, చిత్తూరు ఎన్నికయ్యారు. అదే విధంగా కార్యనిర్వాహక కార్యదర్శిగా గోపీనాథ్, కార్యవర్గ సభ్యులుగా జె.ప్రవీణ్ కుమార్, మహేశ్వరి మధుసూదన్, ఫణికుమార్ సైతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అసోసియేషన్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 11నుంచి క్రీడా సాహిత్య సాంస్కృతిక సమ్మేళనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల వేదికగా ఈనెల 11 నుంచి మూడు రోజులు పాటు అంతర కళాశాలల మొదట విడత క్రీడాలు, సాహిత్య, సంస్కృతి సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్, డాక్టర్ ఎంవి.రమణ తెలిపారు. శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో జరిగే ఈ సమ్మేళనానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ, వ్యవసాయ ఇంజనీరింగ్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలకు చెందిన 410 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలియజేశారు. వ్యవసాయ వర్సిటీ విద్యార్థి



వ్యవహారాల డీన్ డాక్టర్ జి.కరుణాసాగర్ అధ్యక్షతన ఈ సమ్మేళనం ప్రారంభోత్సవ సమావేశానికి వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి ముఖ్యఅతిథిగా, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ సిహెచ్. అప్పారావు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ వి.సుమతి గౌరవ అతిథులుగా పాల్గొంటారని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవి.రమణ తెలిపారు. మూడు రోజులు పాటు జరిగే క్రీడా సమ్మేళనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలియజేశారు.




## చెరువులో పడి ఇద్దరు అయ్యప్ప మాలదారుల మృతి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలో అన్నంబాక గ్రామంలో స్నానానికి వెళ్లి ఇద్దరు అయ్యప్ప మాలదారులు దుర్మరణ పాలైనారు. ఆదివారం ఉదయం గ్రామంలోని మర్రిగుంట చెరువులో స్నానానికి వెళ్లిన అయ్యప్పల్లో ఇద్దరు కన్నె స్వాములు కాకి ఆనంద్‌బాబు(17), నల్లూరు శ్రీకాంత్(16)లు ప్రమాద వశాత్తు చెరువులోని గుంటలోకి జారి మృతి చెందారు. మరో కన్నెస్వామి కూడ ప్రమాదంలో చిక్కుకోగా అక్కడే స్నానం చేస్తున్న అయ్యప్పలు గుర్తించి సకాలంలో కాపాడగలిగారు. ఇద్దరు కన్నె స్వాములు దుర్మరణంతో అన్నంబాక గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఆ కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. చిల్లకూరు పోలీసులు సమాచారం అందుకుని గ్రామం వెళ్లి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## సమతా మమతా వాది మౌలానా అబుల్ కలాం ఆజాద్

- దేశ ఐక్యమత్యాన్ని కోరుకున్న సమైక్యవాది
- దేశభక్తికి మతాలు అడ్డు రావని నిరూపించిన మహోన్నత వ్యక్తి
- మౌలానా జయంతి సందర్భంగా..ఆ మహనీయుని సేవలను స్మరించుకున్న చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** భారత స్వాతంత్ర దినోత్సవం కోసం పరితపించిన వ్యక్తిగా.., మత ప్రాతిపదికన భారతదేశం విడిపోవడాన్ని వ్యతిరేకించిన నిజమైన భారతీయునిగా.. కొనియాడబడుతున్న స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త, దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్.., గొప్ప సమత.., మమత వాది అని కీర్తించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని భారత దేశ వ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో.. ఢిల్లీలో ఉన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అబుల్ కలామ్ ఆజాద్.., భారతావనికి అందించిన సేవలను ఆదివారం స్మరించుకున్నారు. ఆయన వ్యక్తిత్వాన్ని ఆధునిక సమాజానికి తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. విద్యలేని వాడు వింతపశువే అనే సూక్తి అందరికీ తెలిసిందే..., విద్యతోనే మనిషి అభివృద్ధి చెందుతాడనీ నిరూపించిన గొప్ప విద్యావేత్త కలాం అని కొనియాడారు. స్వాతంత్ర్యానంతరం, దేశ నిర్మాణంలో, దేశాభివృద్ధిలో మంచి విద్య ఎంత ముఖ్యమో ఆజాద్ స్వాతంత్ర్య క్రమంలో జనాలకు తెలియజేశారని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గుర్తు చేశారు. దేశంలో ఆధునిక విద్యా విధానాన్ని తీసుకురావడానికి కలాం తన వంతు కృషి చేశారని చెప్పారు. భారత జాతీయ విద్యా విధానంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు ఆనాడే బీజం వేసారని ఆయన తెలియజేశారు. ఆ మహానుభావుని ఆశయాలను భావితరాలకు అందించడమే మనం అబుల్ కలాం ఆజాదుకు అందించే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కూడా ఆ విద్యావేత్త కలలను సాకారం చేసే దిశగా ముందుకు సాగడం శుభపరిణామన్నారు.

## 15న యోగుల పర్వతంపై కార్తీక దీపోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఈ నెల 15వ తేదీన రామచంద్రపురం మండలం లోని ల పర్వతంపై అఖండ కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డిలు తెలియజేశారు. గంగమ్మ ఆలయ సమీపంలోని నేరెళ్లమ్మ ఆలయం వద్ద ఆదివారం కార్తీక దీపోత్సవం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ 15వ తేదీ పౌర్ణమి రోజు సాయంత్రం యోగుల పర్వతంపై 1503 లీటర్ల ఆవు నెయ్యితో 2007 మీటర్ల ఒత్తితో ఆరడుగుల కొప్పెరలో కార్తీక దీపోత్సవం జరుగుతుందని, ఈ దీపోత్సవ వేడుకకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేరోజు ఉదయం దేవతామూర్తులకు అభిషేకాలు




ఉంటాయని అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. భక్తులకు ఈ కార్తుక దీపోత్సవ వేడుకల్లో పాల్గొని పునీతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాజా, విద్వాన్, కస్పా పద్మనాభం, కన్నప్ప గారి కేశవరెడ్డి, చంద్రబాబు నాయుడు, లక్ష్మయ్య, రహీం, గురు ప్రసాద్, సూర్య ప్రకాష్, డిపి ఆనంద్, నాగేశ్వరాచారి, భక్తులు పాల్గొన్నారు.

## నగరి ఎమ్మెల్యే కు విమానాశ్రయంలో ఘనస్వాగతం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి బాను ప్రకాష్ కి విమానాశ్రయం లో ఘనస్వాగతం పలికారు ఎమ్మెల్యే గాలి బాను ప్రకాష్ అమెరికా లో పారిశ్రామిక వేత్త లతో కలసి అనేక విషయాలపై చర్చించి వారు సానుకూలంగా స్పందించారని నగరి నియోజకవర్గాన్ని పారిశ్రామికవాడ గా అభివృద్ధికి తోడ్పడుతామని వారు తెలియజేసారు ఆని తెలిపారు స్టేట్ డైరెక్టర్ గంజి మాదయ్య జిల్లా నాయకులు చినబాబు ధనంజయ నాయుడు అమ్ములు మొదలి భాస్కర్ రెడ్డి, గాలి జీవరత్న నాయుడు, గాలి గోపి నాథ్, కృష్ణ రెడ్డి జ్యోతి నాయుడు గుణశేఖరు బాలాజీ సురేష్ నాయుడు , రాజా. కన్నప్ప నాయుడు సదాశివరెడ్డి ఆహ్వాన పలికిన వారిలో ఉన్నారు.



## విద్యార్థులు క్రీడల పట్ల అవగాహనతో రాణించాలి

**- బహుమతుల ప్రధానోత్సవంలో డాలర్ దివాకర్ రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** క్రీడల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకొని క్రీడా రంగంలో రాణిస్తూ ప్రతిభ చాటాలని, తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎస్ వి ఆర్ట్స్ కళాశాలలోని శ్రీవెంకటేశ్వర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రెండు రోజులు పాటు నిర్వహిస్తున్న సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చిన్న వయసు నుంచి విద్యుత్ తో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ఇలాంటి పోటీలు తిరుపతిలో జరగడం ఎంతో సంతోషకరమన్నారు. క్రీడల్లో రాణించే యువతకు నా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. అనంతరం డాలర్ దివాకర్ రెడ్డిని నిర్వహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల నుంచి పెద్ద ఎత్తున ఈ ఛాంపియన్ పోటీల్లో పాల్గొన్నారు.





## నేడు మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక : కమిషనర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న పూతలపట్టు ఎమ్మెల్యే

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న,కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ ను ఆదివారం పూతలపట్టు శాసన సభ్యులు డాక్టర్ మురళీ మోహన్ దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్ జే.ఏకాంబరం ఆలయ సాంప్రదాయాల ప్రకారం పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. ఈ ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.



# 13న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి ఆస్థానం

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఈ నెల 13వ తేదీన కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహించనుంది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. చారిత్రక వివరాలలోనికి వెళితే కైశిక ద్వాదశిని ప్రబోధనోత్సవం అని, ఉత్తానద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంథాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్ళారు. కైశికద్వాదశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది.



**ప్రాశస్త్యం....**

పురాణాల ప్రకారం శ్రీవైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ స్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది. నంబదువాన్ కథ కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెలుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. అందుకు నంబదువాన్ సమాధానంగా తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది.

**సూర్యదయానికి ముందే ఎందుకు?...**

14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు జరుగుతూ ఉండగా సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం మీద పడగానే భాగీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటి నుండి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తున్నారు.

**ఆస్థానం....**

ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందే తెల్లవారుఝామున ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశిక ద్వాదశి ఆస్థానాన్ని పురాణ పారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. దీనితో సాలకట్ల కైశికద్వాదశి ఉత్సవం పూర్తవుతుంది.

# రమేష్ రాజు ఆరోపణలు అవాస్తవం

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో పొరుగు సేవా పద్ధతిలో దేవస్థానం ప్రధాన ద్వారమైన కంచు గడప వద్ద విధులు నిర్వహిస్తున్న రమేష్ రాజు గత నెల నాలుగో తేదీన విధులకు గైర్హాజరయ్యారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆదేశాలకు మేరకు విధులు నుంచి తొలగించారు. సదరు స్థానంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారి ఆదేశాలకు మేరకు మరొక సిబ్బందిని నియమించారు. రమేష్ రాజు అనే అతనిని విధులు నుండి తొలగించినప్పటి నుంచి అతను దేవస్థానం కార్యనిర్వణాధి కారిని కలవడం కూడా జరగలేదని, దేవస్థానం సూపర్డెంట్ అండ్ సి ఎస్ ఓ నాగభూషణం. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరిబాబు తమ పైన కక్ష కట్టి విధులు నుంచి తొలగించారని, రమేష్ రాజు అని అతను ఆరోపణ చేశారు. దీనిపైన స్పందించిన సూపరింటెండెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణం. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరిబాబు, దేవస్థానం సిబ్బంది, ప్రధాన అర్చకులు, ఉపముఖ్య ప్రధాన అర్చకులు, అర్చకులతో దేవస్థానం యూనియన్ ప్రెసిడెంట్ నరసిం హమూర్తితో కలిసి దేవస్థానం కార్యనిర్వణాధికారిని టి.బాపిరెడ్డి కలిసి తమపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని మెమరాండం ఇచ్చారు. పొరుగు సేవ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న రమేష్ రాజుని ఎటువంటి నగదు ఇవ్వాలని డిమాండ్ చేయలేదని, అతను చేసిన ఆరోపణలు అంతా అవాస్తమని దేవ స్థానం సూపరింటెండెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణం. హరిబాబు సంయుక్తంగా మీడియా ముందుకు వచ్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ లోకేష్ రెడ్డి. సూపరింటెం డెంట్ అండ్ సీఎస్ఓ నాగభూషణం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరి యాదవ్ దేవస్థానం ప్రధాన అర్చ కులు సంబంధం గురుకుల్, కర్ణాకర్ గురుకుల్, దేవస్థానం సిబ్బంది యూనియన్ ప్రెసిడెంట్ నరసింహమూర్తి, వేద పండితులు శివప్రసాద్ శర్మ, పురోహితుడు అర్ధగిరి శర్మ పాల్గొన్నారు.



# నేను ఏ తప్పు చేయలేదని సత్య ప్రమాణం

## - కుప్పం పెద్దపల్లిగంగమ్మ దేవస్థానంలో సత్యప్రమాణం చేసిన టీడీపీ నేత గోపీనాథ్

తెలుగుదేశం పార్టీ ప్రారంభమైన నాటి నుంచి ఈనాటి వరుకు పార్టీ అధిష్ఠానం ఏ కర్తవ్యం అప్పగించినా తూచా తప్పకుండా నిర్వహిస్తున్నానని తను ఏ తప్పు చేయలేదని కుప్పం పెద్దపల్లి గంగమ్మ దేవ స్థానంలో పి.గోపినాథ్ సత్యప్రమాణం చేసారు. 2021లో జరిగిన కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో





తాను వైఎస్‌ఆర్సీపీ నుంచి డబ్బులు తీసుకోలేదని, అమ్ముడుపోలేదని తెలుగు దేశం రాష్ట్ర కార్యదర్శి పి.గోపీనాథ్ తన తనయుడు హర్ష ధర్మ తేజతో కలిసి సత్య ప్రమాణానికి పూనుకున్నారు.ఆదివారం కుప్పం పట్టణలోనీ పెద్దపల్లి గంగమ్మ దేవాలయంలో జరిగిన సంఘటన.. వివరా ల్లోకి వెళితే 2021 లో జరిగిన కుప్పం మున్సిపల్ ఎలెక్షన్‌లో కుప్పం పట్టణా నికి చెందిన గోపీనాథ్ తన తనయుడు హర్ష ధర్మ తేజను 16 వార్డు అభ్యర్థిగా టీడీపీ తరపున పోటీలో నిలబెట్టారు. అటువైపు వైఎస్‌ఆర్సీపీ తరపున చైర్మన్ అభ్యర్ధి డాక్టర్ సుధీర్ దర్భ ను వైసీపీ పోటీలో నిలపెట్టింది.తీరా ఎన్నికలు అయిన తర్వాత వైసిపి అభ్యర్థి డాక్టర్ సుధీర్ విజయాన్ని అందుకొన్నారు.16 వార్డులో వైశ్యులు, బలిజ కులస్తులు ఎక్కువ ఓటరులు ఉన్నారని అందులో టీడీపీ సానుభూతి పరులే ఎక్కువగా ఉన్న ఈ వార్డులో హర్ష ధర్మ తేజ ఓడిపోవడం పై పలు రకాల అనుమానాలు, విమర్శలు సొంత పార్టీ నుంచే గోపీనాథ్ కు ఎదురైంది.ఆ ఎన్నికల్లో వైసిపి 25 వార్డులకు గాను 19 వార్డులు కైవసం చేసుకొని మునిసిపాలిటీ నీ తమ ఖాతాలో వేసుకుంది. అంతా సజావుగా జరిగినా 16 వార్డుపై మాత్రం టీడీపీలో అనుమానాలు వీడలేదు. గోపీనాథ్ వైసిపి చైర్మన్ అభ్యర్థి సుధీర్ వద్ద లాలూచీ పడి ఓటమిని కొని తెచ్చుకొన్నట్లు

# ఎవరైనా కొడుకును నిలబెట్టి ఎన్నికల్లో ఓడించుకుంటారా..!

గోపినాథ్ పై సొంత పార్టీ నుంచే వేలెత్తి చూపడం జరిగింది. ఎన్నికలు జరిగి మూడు సంవత్సరాల అయి రాష్ట్రంలో పార్టి మారిన గోపినాథ్‌పై అడపా దడపా మాటల యుద్ధం సాగుతూనే వచ్చింది. పై పరిణామాలు అన్నీ గోపీనాథ్ మదిని కలిచివేసింది ఎలాగైనా తన పైన ఉన్న అనుమానాలు నివృత్తి చేసుకోవాలనే గట్టి తలంపకు గోపీనాథ్ వారి కుటుంబ సభ్యులు వచ్చారు. వారి ఆలోచనలే సత్య ప్రమాణానికి దారి తీసింది. ఈ క్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గోపీనాథ్ తన తనయుడు హర్ష ధర్మ తేజ, తన అనుచరులతో కలిసి కుప్పం పట్టణంలోనీ పెద్దపల్లి గంగమ్మ ఆలయంలో ఆదివారం ఉదయం సత్యప్రమనం చేసారు. "ఎవరైనా కొడుకును నిలబెట్టి ఎన్నికల్లో ఓడిస్తారా..! నేనెప్పాడు డబ్బులకు అమ్ముడు పోలేదు, పార్టీ ప్రారంభమైన నాటి నుంచి ఈ నాటి వరుకు పార్టీ అధిష్ఠానం ఏ కర్తవ్యం అప్పగించినా తూచా తప్పకుండా నిర్వహించాను. ఎన్నికల్లో యాదృచ్ఛికంగా తన కుమారుడు ఓడిపోయినా రెండు, మూడు సంవత్సరాల నుంచి విమర్శలు మాత్రం ఎదుర్కొంటేనే ఉన్నాను. ఇది నాతో పాటు నా కుటుంబాన్ని.. తీవ్రంగా విమర్శించడం మనసును కలిచివేసింది. దీంతో తీవ్ర ఆవేదను గురైన తాను తన కుటుంబం ఏ తప్పూ చేయలేదని, ఎవరివద్ద చేయి చాపి డబ్బులు తీసుకోలేదని, అమ్ముడుపోలేదని పెద్దపల్లి గంగమ్మ సాక్షిగా ప్రణామం చేస్తున్నాను." అని రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్ ఆదివారం గుడిలో సత్యప్రణామం చేసారు. దీనిపై ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సోషియల్ మీడియాలో, పట్టణంలో రకరకాల చర్చలు సాగింది.

**-కుప్పం, మేజర్‌న్యూస్**

## హైందవ శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**వరదయ్యపాలెంలో కరపత్రాల ఆవిష్కరణ**

**వరదయ్యపాలెం మేజర్‌న్యూస్:** దేవాలయాలలో, దేవాదాయ ధర్మదాయశాఖలో పనిచేస్తున్న అన్యమాత ఉద్యోగులను తొలగించాలి, దేవాలయ ట్రస్ట్ బోర్డులలో రాజకీయాపార్టీలతో ప్రమేయంలేని హిందూ దైవ భక్తులు మాత్రమే ఉండాలి, దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి, ఇప్పటికే అన్యాక్రాంతం అయినా ఆస్తులను వెంటనే స్వాధీనం చేసుకోవాలని విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో 2025 జనవరి 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభకు పాల్గొని జయప్రదం చేయాలని ఆర్‌ఎస్‌ఎస్ ఖండ కార్యవాహ గురుస్వామి పిలుపునిచ్చారు. వరదయ్యపాలెంలోని నైస్ స్కూల్ లో ఆదివారం ఆర్‌ఎస్‌ఎస్ ఖండ కార్యవాహ గురుస్వామి ఆధ్వర్యంలో ఛలో విజయవాడ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవాహ ఈశ్వరయ్య, విభాగ్ ప్రచారక్ మల్లికార్జున్ మాట్లాడుతూ మన భారతీయ హైందవ ధర్మాన్ని దేవాలయాలను కాపాడుకునేందుకు ఈ బహిరంగ సభకు ప్రతి హిందూవు చైతన్యంతో కదలి రావాలని కోరారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అనుబంధ భజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ ముత్తు రాజ్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంను ఆపుస్మ నియోజక వర్గ అధ్యక్షులు వి.రాజమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. పూర్వ విద్యార్థుల్లో ఎవరికైనా సమస్యలు వుంటే వాటి పరిష్కారానికి చేయూతను అందిస్తామన్నారు. ఎక్కడ వున్న రొంపిచెర్ల మండల కీర్తి ప్రతిష్టతలను పెంచుతామని అన్నారు. 1984- 85 సంవత్సరాల్లో పదవ తరగతి చదివిన విద్యార్థినీ, విద్యార్థులందరూ ఆదివారం కలిశారు. విద్యాభ్యాసం చేసిన బాలుర ఉన్నత పాఠశాలలో అందరూ కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారు వారి వారి పనుల్లో బిజీగా గడిపేవారు. అయితే అందరూ ఒక చోట కలసి వారి సాధక బాధకాలు తెలుపుకున్నారు. అలాగే వారికి చదువు చెప్పిన గురువులు పి.రామచంద్ర రెడ్డి, ఇ.రెడ్డెప్ప రెడ్డి, ఆర్.మోహన్ గుప్త ను కూడా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తీసుకొని వచ్చి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మంజుల, సదరన్ డిస్ట్రిబ్యూషన్ డీఈ దామోదర్, ఉగాండా పారిశ్రామికవేత్త చంద్రశేఖర్, ఉపాధ్యాయులు జయప్రకాష్, అనితా, కరీముల్లా, పుట్టా బాలాజీ సునీత, వెంకట రత్నం, ఈశ్వర్, రాజారెడ్డి, రాధాకృష్ణ, విజయ మహేష్, శ్రీరాముల రెడ్డి, కిరణ్ కుమార్, అనిత, రజనీ, మధురవాణి, ఆదిలక్ష్మీ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పై సమీక్ష



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గ అబ్జర్వర్ అంకయ్య చౌదరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మండలాలు పార్టీ అధ్యక్షులు. పట్టణాధ్యక్షులు. క్లస్టర్ ఇంచార్జిలకు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని అత్యధికంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్వేటి నగరంత హాశీల్దార్‌గా నాగరాజు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండలం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా పీ డీ టీ గా పని చేస్తూ ఆదివారం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భాగ్యవతి నుండి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న తాసిల్దార్ భాగ్యవతి అయిదు నెలల పాటు సెలవు పై వెళ్లడంతో జిల్లా కలెక్టర్ పీడీటీ పాలసముద్రంలో పనిచేస్తున్న కొమ్ము నాగరా జును ఇక్కడ తహశీల్దార్‌గా నియమించారు కలెక్టర్ ఆదేశానుసారం కొమ్ము నాగరాజు ఆదివారం తాసిల్దార్ భాగ్యవతి నుండి పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండి రెవిన్యూ సమస్యలను నిష్పక్షపాతంగా పరిష్కరించి ప్రభుత్వ కార్యక్రమాలు లబ్ధిదారులకు అందేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు తాసిల్దార్ భాగ్యవతి డిటి త్యాగరాజులునూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన నాగరాజును మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఎం త్యాగరాజులు వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 30 లీటర్ల నాటు సారా స్వాధీనం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలం నక్కలాంపల్లి అటవీ ప్రాంతంలో నాటు సారా తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్సై వెంకటసుబ్బయ్య తమ సిబ్బందితో దాడులు జరిపి నాటు 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని సారాఊట ను ధ్వంసం చేసినట్లు ఎస్సై ఆదివారం తెలిపారు. మండలంలోని నక్కలాంపల్లి అటవీ ప్రాంతంలో నాటు సారా కాస్తున్నారన్న సమాచారం మేరకు కార్డెన్ సెర్చ్ చేసి సుమారు రెండు వేల నాటు సారా ఊట ను ధ్వంసం చేసి 30 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. నాటు సారా క్రయవిక్రయాలు జరిగితే తమకు సమాచారం అందజే యాలని, అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు కార్డెన్ సెర్చ్ లో తమ సిబ్బంది గంగయ్య, కళ్యాణ్, గణేష్‌లు పాల్గొన్నారు.

# వాకర్స్ కార్తీక వనభోజన మహోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ సభ్యులతో కార్తీక వనభోజన మహోత్సవాన్ని వడమాల పేట మండలం ఉమామహేశ్వర ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ పాల్గొని మాట్లాడారు. తిరుపతిలో ఎన్నో వాకర్స్ అసోసియేషన్లు ఉన్న వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం చేస్తున్న సామజిక కార్యక్రమాలు ఎవ్వరికీ సాటిరారని తెలిపారు. సుమారు 300 మంది సభ్యులతో కలసి శివునికి అభిషేకించి తీర్థప్రసాదాలను వాకర్స్ కు అందజేశారు. ఆలయం ఆవరణంలోనే భోజనాలు వండి అందరికి వడ్డించారు. చివరగా వాకర్స్ సభ్యులకు జ్ఞాపిక ను నూతన సంవత్సర డైరీ, కాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంకల్ప హాస్పిటల్ డైరెక్టర్ బండ్ల సోమేశ్, వి.జగన్నాథం, వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు బాలాజీ, శివారెడ్డి, సాయి కృష్ణంరాజు, చంద్ర, నరసింహయ్య, శాంతి, పుష్పలత, కమలమ్మ పాల్గొన్నారు.

# టీడీపీలో సభ్యత్వ నమోదు చేసుకోండి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఉత్తమ సమాజం కోసం ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకోవాలని ఆ పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండలం సాంబయ్యపాలెం పంచాయతీలో ఆదివారం ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాలి మురళినాయుడు మాట్లాడుతూ.. 2024- 26 సంవత్సరానికి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు సభ్యత్వ నమోదు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ 100 చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు. సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాదం జరిగితే రూ.5లక్షల వరకు బీమా ఇస్తారన్నారు. ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు మెడికల్ బిల్లులు ఉన్నట్లయితే దానికి కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా డబ్బులు చెల్లిస్తారన్నారు. ఈ అవకాశాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మునిచంద్రారెడ్డి, శివ, దుర్గారెడ్డి, చెంగయ్య, వెంకటరెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేతన బకాయిలు చెల్లించి ఆదుకోండి

**- 104 సేవలను ప్రభుత్వమే నిర్వహించాలి**

**- ఉద్యోగులు, సిబ్బందిని ఆప్కాస్‌లో విలీనం చేయాలని డిమాండ్**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** వేతన బకాయిలను చెల్లించి తమను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ 104 మొబైల్ మెడికల్ యూనిట్ ఎం ఎంయు ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంబంధిత శాఖలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డ్రైవర్లు ఆదివారం స్థానిక చిత్తూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ 104 ఎంఎంయూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం విక్టర్, పి మణికంఠ మీడియాతో మాట్లాడారు. గత 16 సంవత్సరాలుగా అరకొర వేతనాలతో బతుకు బండి లాగిస్తున్న తమకు అరబిందో సంస్థ యాజమాన్యం బకాయి పడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. అదే విధంగా 2020 సంవత్సరం తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించి జీవో నెంబర్ - 7 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఇంక్రిమెంట్లును అరియర్స్ రూపంలో చెల్లించాలని, తమ 104 విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ ఆప్కాస్ లో విలీనం చేయాలని కోరారు. వీటితో పాటు గతంలో కుదిరిన ఒప్పందం ప్రకారం జీవో నెంబర్ - 4459 మేరకు అరబిందో సంస్థ యాజమాన్యమే ఉద్యోగులు, సిబ్బందికి సంబంధించిన పిఎఫ్, ఈఎస్ఐ వాటాను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని, 104 వాహనాల ఫిట్నెస్, ఇన్సూరెన్స్ లను వెంటనే రెన్యువల్ చేయాలని, ముఖ్యంగా ఆయా డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డ్రైవర్లు పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే తమ విధులు నిర్వహించుకునేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాము దశలవారీగా విధులను బహిష్కరించి ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కాగా ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు సురేంద్ర, కోశాధికారి భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ తో పాటు పెద్ద ఎత్తున 104 ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం ఉదయం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ పాత్రికేయులు రహంతుల్లా వీసీ వెంకటయ్యలు అధ్యక్షతన కమిటీ మొత్తం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోటేశ్వర బాబు మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కనివిని రీతిలో మొట్ట మొదటి సారిగా అట్టహాసంగా ప్రెస్ క్లబ్ కార్యాలయంను ప్రారంభించడం జరిగింది. త్వరలో 10 రోజులలో శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి భూమి పూజ చేస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ బాడీ సమావేశం ఆదివారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సభ్యులందరూ పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా విసి వెంకటయ్య సూర్యా దినపత్రిక. ప్రెసిడెంట్ వై. కోటేశ్వర బాబు విశాలాంధ్ర, ప్రధాన కార్యదర్శి పి హరీష్ టీవీ 5, గౌరవ సలహాదారుడు వేణు సివిఆర్, అధ్యక్షులు గోపీనాథ్ సుమన్ టీవీ. టీసీ బత్తయ్య. ఆంధ్రప్రభ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ హాకీమ్ కార్యదర్శులు మోహన్ రాజు వార్త. కే చంద్రశేఖర్ జయహో. మైదిన్ హెచ్ఎంటీవీ. హాలీం 6 టీవీ బాలసుబ్రమణ్యం ఎస్ వి బిసి. మహిళా కార్యదర్శి యాసిన్ యువ దర్శిని, కోశాధికారి బాలచంద్ర విటు పి ఆర్ ఓ వి ఈశ్వర్ సూర్య పత్రిక. ఏపీఆర్ఓ చక్రపాణి కురుక్షేత్రం న్యాయ సలహాదారుడు సూర్య కుమార్ కృష్ణ తేజ. వర్గ సభ్యులు హరి ప్రసాద్ హరి కిరణం. ఎం బాలు ఆంధ్ర పవర్. సి విజయ్ భాస్కర్ నేటి మన దేశం. డి విజయ్ కుమార్ స్వర్ణసాగరం. కే వినయ్ కుమార్ ప్రైమ్ నైన్. వి బాలాజీ వి6 జి ముని చంద్ర గరుడ దాత్రిలు కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సోదరులు పాల్గొన్నారు.

# సీఎం బాబుపై విమర్శలు చేస్తే ఊరుకోం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచికిష్టయ్య అన్నారు. మండలంలోని శిరసనంబేడు గిరిజన కాలనీలో ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను ఖండిస్తూ వారిపై ఘాటైన విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు సంచి కృష్ణయ్య మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మండలంలోని శిరసనంబేడు, చెన్నప్ప నాయుడుపేట, రోశనూరు, నందిమాల ఎర్ర గుంట తదితర ప్రాంతల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ మట్టి తరలించి వైసీపీ నాయకులు భారీగ దోచుకున్నారని వారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని సూపర్ సెక్స్ పథకాలను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నెరవేరుస్తున్నారని వారు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా పింఛన్ ని అమలు చేశారని అన్నా క్యాంటీన్ల రూపొందించారని మెగా డీఎస్సీ పోస్టులు భర్తీలు చేశారని రానున్న రోజుల్లో కూడా సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజలకు అందిస్తారన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అమలు చేస్తున్న పరిపాలన దక్షకుడు నారా చంద్రబాబు నాయుడు పై లేనిపోని ఆరోపణలు చేయరాదని,ప్రభుత్వంపై బురద చల్లద్దని వారు మీడియా ముఖంగా తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సిద్దలయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ-నూతన ఓటర్ల నమోదు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** భారత ఎన్నికల సంఘం,జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నవంబర్ 9 వ తేదిలలో మండలం లోని ప్రతి పోలింగ్ స్టేషన్ లో స్పెషల్ క్యాంపియన్ నిర్వహించారు,ఈ కార్యక్రమం నవంబర్ 10న కూడా ఉంటుందని,ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసుకోవడం, నూతన ఓటర్లు ధరఖాస్తులు, చనిపోయిన వారిని తీసివేయడం, ఒకచోట నుండి ఇంకోక చోటికి మార్చుకోవడం కోసం ఫాం 6,7,8 అందుబా టులో ఉంటాయని తాహశిల్దార్ హనుమంతు తెలియజేశారు.



అలాగే శనివారం స్పెషల్ క్యాంపియనింగ్ గడ్డంవారిపల్లి గ్రామపంచాయతీ బత్తలాపురం పోలింగ్ బూతునెంబర్ 112 నందు ఏర్పాటుచేశారు.

# 11న గంగమ్మ ఆలయ పనులు లీజుకే బహిరంగ వేలం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఏడాది పాటు వివిధ పనులు లీజు కోసం ఈనెల 11వ తేదీ సోమవారం 12 గంటలకు హిందూ దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం చేపడుతున్నట్లు ఆలయ ఈవో జయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో అమ్మవారికి భక్తుల సమర్పించే చీరలు, రవిక పీసులు సేకరణ, కొబ్బరి చిప్పలు సేకరణ, వెయ్యికళ్ల దుత్తలు విక్రయం, సజీవ కోళ్ల సేకరణ, పాదరక్షలు భద్రపరిచి రుసుం వసూల్లు కోసం ఏడాది పాటు లీజు హక్కు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ వేలంలో లీజు హక్కు పొందిన వారు నవంబర్ 1వ తేదీ నుంచి 2025 అక్టోబర్ 30వ తేదీ వరకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు మరిన్ని వివరాలకు ఆలయంలోని కార్యాలయంలో పని వేళలల్లో సంప్రదించవచ్చని తెలిపారు.

## తాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**గూడూరు మేజర్‌న్యూస్:** పట్టణ శివారు ప్రాంతంలోని గ్రామ దేవత శ్రీ శ్రీ తాళమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్ళు పొంగించి అమ్మవారికి ప్రసాదాలు గా అందించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు పూజారుల నుంచి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. గ్రామదేవత శ్రీ శ్రీ తాళమ్మ కు ప్రసాదాలను డి శ్రీధర్ రెడ్డి, లత కుటుంబ సభ్యుల దాతృత్వం తో భక్తులకు అందించారు. ఈ పూజా కార్యక్రమాలను గ్రామదేవత ఆలయ కమిటీ ఛైర్మన్ చిట్టెం శ్రీనివాసులు గౌడ్, కమిటీ సభ్యులు, ఆలయ ప్రముఖుల పర్యవేక్షణలో జరిగాయి.




## పేదలకు ఫల సరుకులు పంపిణీ




**గూడూరు మేజర్‌న్యూస్ :** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎఎఆర్ రోటరీ భవనంలో హెల్పేజి కార్యక్రమం నిర్వహించారు. మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో 26 మంది పేద వృద్ధులకు ఫల సరుకులు, బియ్యం, రోటేరియన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఎక్టటివిటీ, సర్వీస్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రోటేరియన్ బోమ్మిరెడ్డి సురేంద్ర ప్రసంగిస్తూ అల్లూరి ఆదిశేషారెడ్డి సహకారంతో 19 సం వత్సరాల నుంచి ప్రతి నెల నిర్విఘ్నంగా జరుగుతున్నదని, ఇంతకు ముందు జానకి రామిరెడ్డి చాలా చక్కగా నిర్వహించారని, ప్రస్తుతం దశరధరామిరెడ్డి, రోటేరియన్స్ సహకారం తో నిర్వహిస్తూనామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి రోటేరియన్ జిజి. నాయుడు, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ రోటేరియన్ బి దశరధరామిరెడ్డి, రోటేరియన్ మయూరి శ్యామ్ సుందర్ రావు, రోటేరియన్స్ సురేష్ రెడ్డి రవికుమార్, బలరాం రెడ్డి పాల్గొన్నారు.

## తెలుగు భాషోద్ధారకుడు సిపి బ్రౌన్

**పలమనేరు, మేజర్ న్యూస్:** ఒక ఆంగ్లేయ అధికారిగా ఉండి కూడా తెలుగు సాహిత్యానికి భాషకు ఎనలేని సేవ చేసిన తెలుగు భాషోధారకుడు సిపి బ్రౌన్ అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసీనాధం నాయుడు కొనియాడారు. ఆదివారం బ్రౌన్ జయంతిని కళామందిరంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎక్క చెక్కాడో పడి ఉన్నసాహిత్య గ్రంథాలన్నింటినీ సేకరించితాళ పత్రాలలోఅవసాన దశలోఉన్న గ్రంథాలనుసొంత డబ్బులు వెచ్చించి పండితుల చేత పరిష్కరింపజేసి ముద్రించి తెలుగుజాతికి అందించిన తెలుగు సాహితి కర్ణుడు బ్రౌన్ అన్నారు. తెలుగువారి అపురూప సంపద వేమన పద్యాలను ముద్రించి మనకు అందించడమే గాక వాటిని ఆంగ్లంలోకి తర్జుమా చేసి విశ్వ వ్యాప్తం చేశాడన్నారు. బ్రౌన్ లేకుంటే మనకు అనేక గ్రంధాలు లభించేవి కావన్నారు. ఈనాటికి ప్రామాణికంగా ఉన్న తెలుగు- ఇంగ్లీషు, ఇంగ్లీషు తెలుగు నిఘంటువులు బ్రౌన్ తయారు చేసిన వే అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, చంద్ర శేఖరయ్య, సయ్యద్ మోహిద్దీన్, భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## దళిత వాడలో రోడ్లు బాగుపడేనా



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వెంకటరెడ్డిపాలెం గ్రామం లోని దళితవాడలో రోడ్లు బాగుపడేనా అంటూ ప్రజలు వాపోతున్నారు. నెల్లిపూడి పంచాయతీలోని వెంకటరెడ్డిపాలెం, పల్లిపాలెం, దళితువాడ లో రోడ్లు ఇప్పుడు వరకు బాగు చేసినా దాఖలు లేవని స్థానిక ప్రజలు బాధా వ్యక్తం చేస్తున్నారు, కొద్దిపాటి వర్షాలకేగ్రామంలోని ఉన్న రోడ్లు గుంతల్లో నీళ్లు నిండి రోడ్లమీద వర్షపు నీరు నిలువ ఉండడంతో మురికి చేరి దోమలు పెడద ఎక్కువగా ఉంటాయని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, అసలే వర్షాకాలం సీజన్లో మొదలైన ఈ ప్రాంతంలో రోడ్లు కనీస మరమత్తులు చేయక ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు, పంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్డుతో పాటు, పంచాయతీ రోడ్లు కూడా నాసికంగా ఉన్నాయని ప్రజలు బాధ ఆవేదన వ్యక్తం చేశారు, సంబంధించిన స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని రోడ్డులు బాగుచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శివాలయంలో అన్నదానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్ప అంటారు. అలాగే అన్నం పరబ్రహ్మ స్వరూపమని దేవుడితో పోలుస్తారు మరి అలాంటి అన్నాన్ని దానం చేసే వారిని ఏమంటారు. అలాంటి వ్యక్తి పలమనేరు నియోజకవర్గానికి చెందిన డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ ఇప్పటికే కొన్ని కోట్ల మందికి అన్నదానం చేసి అన్నదాన ధర్మకర్త గా పేరు తెచ్చుకున్నారు. డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ దేశం కోసం పోరాడి అమరులైన నాయకుల పుట్టినరోజులకు, దైవ కార్యాలకు ఆయనకు అన్నదానం చేయడం ఆయన ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఈ క్రమంలో భాగంగా పలమనేరు శివాలయంలో ఆదివారం నిర్వహిస్తున్న శివ కోటి కార్యక్రమానికి 24 గంటలకు సంబంధించి 5 పూటలా అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలపడం పట్ల ఆయన మానవత్వం మరోసారి రుజువైంది. ఆయన అన్నదానం చేయడం పట్ల శివాలయ కమిటీ ఆనందం వ్యక్తం చేశారు. వారితో పాటు కలిసి అన్నం తిని తన మానవత్వాన్ని నిరూపించుకున్నారు.

# తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదు

**- మాజీ ఎన్‌డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి**




**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** తప్పుడు కేసులకు భయపడమని మాజీ ఎన్‌డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. నాయుడుపేట పోలీస్‌స్టేషన్ సమీపంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముందుగా కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిపై నమోదైన రెండు కేసులకు సంబంధించి రూరల్ సీఐ సంఘమేశ్వరరావు విచారణ చేపట్టారు. అనంతరం ఆయన పోలీస్‌స్టేషన్ బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు. గత ఎనిమిది నెలల క్రితం తాను అమెరికాలో ఉండగా మట్టి అక్రమ రవాణా చేశారంటూ తనపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. ముఖ్యంగా టీడీపీ నాయకులు ప్రస్తుతం పెద్ద ఎత్తున టిప్పర్లు పెట్టి ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తున్నా కనీసం వారిపై ఒక్క కేసు కూడా పోలీసులు, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేయాలన్నారు. అంతేకాకుండా చంద్రబాబునాయుడు ఎక్కడా మద్యం బెల్టుషాపులు నిర్వహించరాదని హెచ్చరికలు చేస్తున్నా సీఎం మాటలు లేక చేయక ఊరూర బెల్టుషాపులు నిర్వహిస్తున్నారన్నారు. అదేవిధంగా మద్యం సిండికేట్‌లు ఏర్పడి అధిక ధరలకు అమ్మకూడదని చెబుతున్నప్పటికీ అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజాధనాన్ని దోచుకుతింటున్నారన్నారు. ఏకంగా గ్రామాల్లో బెల్టుషాపుల కోసం లక్షల రూపాయల వేలం పాటలు జరుపుతూ ప్రత్యక్షంగా వారి వీడియోల సైతం వైరల్ అవుతున్నా ఒక్క కేసు నమోదు చేయాలన్నారు. సూపర్‌సిక్స్ హామీలంటూ అధికారంలోకి వచ్చి కేవలం పెన్షన్‌లు, ఒక్క సిలిండర్ మాత్రమే అందిస్తూ హామలు అమలు చేయక మోసం చేస్తున్నారన్నరాఉ ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, పెళ్లకూరు జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, ఎంపీపీ శేఖర్‌రెడ్డి, కట్టా కమలాకర్‌రెడ్డి, కలికి మాధవరెడ్డి, కటకం జయరామయ్య, బైనా మల్లిఖార్జునరెడ్డి, కిషోర్‌యాదవ్, రాహుల్, చదలవాడ కుమార్ తదితరులు ఉన్నారు.

## జెట్టి గుండ్లపల్లిలో టీడీపీ సభ్యత్వ నమోదు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మంగళం పంచాయతీ జెట్టిగుండ్లపల్లి గ్రామంలో టీడీపీ నాయకుడు హరికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు మాధవరెడ్డి ఆదేశం మేరకు శనివారం రాత్రి గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ నూతన సభ్యత్వం విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూపాయలు ఐదు లక్షలు దహన క్రియలకు10000 రూపాయలను టిడిపి ప్రభుత్వం ఇస్తుందన్నారు. రాష్ట్రంలో నిజాయితీ నిబద్ధత పారదర్శవంతమైనటువంటి ప్రజాస్వామ్య మైనటువంటి పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధిని అందించేటటువంటి ప్రభుత్వం తెలుగుదేశం చంద్రబాబు నాయకత్వంలో ఉన్న ప్రభుత్వ అని గ్రామప్రజలందరికీ తెలిపారు. టిడిపి ప్రభుత్వం సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంగా నెల్లూరు వెంకటరమణ, మాధవ, గెరిగిపల్లిరామకృష్ణ రెడ్డి పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఫ్రాన్స్ దేశీయులు




కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం మునిసిపాలిటీ పరిధిలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కుప్పం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఫ్రాన్స్ దేశానికి చెందిన మిస్టర్.ఫ్రాన్క్ పాఠశాల ఛైర్మన్ దయానిధి ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పోస్టర్ ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను 2026 నూతన విద్యా సంవత్సరానికి ప్రారంభించినట్లు పాఠశాల ఛైర్మన్ దయానిధి చెప్పారు. కుప్పం పట్టణంలో నూతన విద్యా విధానాలతో ఇంటర్నేషనల్ కరికులం, సీబీఎస్‌ఈ, కార్యాచరణ ఆధారిత సిలబస్ పాఠశాల ప్రత్యేకతలు ఉంటుందన్నారు.కుప్పం లాంటి ప్రాంతంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ రావడం శుభ పరిణామం అని ఫ్రాన్స్ దేశానికి చెందిన మిస్టర్ ఫ్రాన్క్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఐఆర్‌ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయం వద్ద అన్నదానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుత్తూరు చెందిన యుగంధర్, వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం, శనివారం భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## న్యాయవాదిగా హైకోర్టులో ప్రమాణస్వీకారం చేసిన జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో



**ఐరాల, మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని తిరువణంపల్లి గ్రామానికి చెందిన మహేష్ స్వేరో ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు న్యాయవాదిగా ప్రమాణం స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఉన్నత విద్యని చదివి,వివిధ సంస్థలలో పనిచేసి మరింత ఎక్కువ మందికి చేరువవ్వాలన్న ఉద్దేశంతో విద్యార్థులకు పలు నైపణ్యాలపై శిక్షణ అందిస్తూ దాదాపు దేశవ్యాప్తంగా ఎన్నో కళాశాలల్లో ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు,అన్ని చోట్ల సామాజిక కార్యక్రమాలు చేస్తూ విశిష్టంగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. అలాగేరాజకీయాల్లో కూడా రాణిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. తన జీవితాన్ని ప్రజా సంక్షేమం కోసం,ప్రజల మేలు కోసం, మరింత రెట్టింపు స్థాయిలో సేవలు అందించాలన్న ఉద్దేశంతో న్యాయ శాస్త్రంలో పట్టా పొంది ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో న్యాయవాదిగా ప్రమాణస్వీకారం చేశానాని అన్నారు. తానులా చదవడానికి బాబాసాహెబ్ అంబేద్కర్‌తో పాటు చాలామంది మాజీ న్యాయమూర్తులు ప్రముఖ న్యాయవాదులు, పెద్దలు స్ఫూర్తినిచ్చారని, అలాగే ఎంతోమంది తనకు ఆర్థిక సహాయ సహకారాలు అందించి న్యాయ శాస్త్రంలో పట్టా పొందడానికి కృషి చేశారని తెలిపారు. వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని,తాను చివరి శ్వాస వరకు,పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటానని సెలవిచ్చారు. తాను మొదటి దశ నుండి ఇప్పటివరకు ఎంతో మద్దతు తెలియజేస్తున్న ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసిన మహేష్ స్వేరో తన జీవితంలో మీడియా వారి పాత్ర ఎప్పటికీ ప్రత్యేకమైనదని తెలిపారు.

## విధేయతకు పట్టం కట్టిన సీఎం చంద్రబాబు

**- తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** పార్టీ పట్ల అంకిత భావం. అధినేత చంద్రబాబునాయుడు మాట ను జవదాటని నైజం. అన్నింటికి మించి తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో వున్నప్పుడు ఆయన సారధ్యంలో పార్టీ బాధ్యతలను భుజానికెత్తుకుని కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపి, క్రమశిక్షణగల నేతగా గుర్తింపు పొందిన ఎపి యాదవ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఎన్నికైన తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ నియమించడం పట్లటీడీపీ అధిష్ఠానం రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి అందించడం సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఎపి యాదవ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ నియమించడం పట్ల తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయనకు ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాణిపాకం ఆలయంలో 12 నుంచి 14 వరకు పవిత్రోత్సవాలు




**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఇటీవల జరిగిన స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల అనంతరం ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహించడం అనువాయితీగా మారింది. అందులో భాగంగానే ఈనెల 12వ తేది మంగళవారం నుంచి 14 వతేది గురువారం వరకు అంటే మూడురోజులు పాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో పట్టేం గురుప్రసాద్ తెలిపారు. ఈమేరకు 12 వతేది మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి అనుజ్ఞ, విగ్నేశ్వర పూజ, వాస్తు శాంతి, మృత్య గ్రహణం, రక్షణా భందనం, స్తండిల మండలేశ్వర్ పూజ, గ్రంథ పవిత్ర సమర్పణం, విశేష ద్రవ్య హుతి,పూర్ణ హుతి, దీపారాధన అనంతరం ప్రసాదం వినియోగించ బడుతుందని ఆలయ ఈఓ పేర్కొన్నారు. అలాగే 13 వతేది బుధవారం ఉదయం 9 గంటల నుంచి విశేష సంధి,రెండువ కాల పూజ, స్తండిల మండేలేశ్వర్ పూజ, హెూమం,వ్రత సమర్పణ, రెండవ కాల పవిత్ర సమర్పణం, రెండవ కాల పవిత్ర సమర్పణం, విశేష ద్రవ్యా హుతి, పూర్ణ హుతి, మహాదీపారాధన, అనంతరం ప్రసాదం వినియోగం, అలాగే సాయంత్రం 5 గంటల నుంచి విశేష సంధి, మూడవ కాల పూజ, స్తండిల మండలేశ్వర్ పూజ, హెూమం,వ్రత సమర్పణం, మూడవకాల పవిత్ర సమర్పణం, విశేష ద్రవ్యాహుతి, పూర్ణ హుతి, దీపారాధన, అనంతరం ప్రసాదం వినియోగిస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. అదేవిదంగా 14 వతేది గురువారం ఉదయం 5-30 గంటల నుంచి అవభృథ యాగ పూజ, స్తండిల మండలేశ్వర్ పూజ, హెూమం, వ్రత సమర్పణం, మహా పవిత్ర సమర్పణం, విశేష ద్రవ్యా హుతి,మహా పూర్ణ హుతి, విశేష ద్రవ్యా హుతి, మహా విశేష ద్రవ్యా హు తి, మహా దీపారాధన, యాత్రా ధానము, స్వామి వారికి స్థవనాభిషేకం, కుంభ చండి యాగం, దీపారాధన తరువాత ప్రసాదం వినియోగిస్తున్నట్లు ఆలయ ఈవో వివరించారు. కావున స్వామి వారి ఆలయంలో మూడు రోజులు పాటు నిర్వహిం చు స్వామి వారిపవిత్రోత్సవాలులో పలువురు భక్తులు,ఆలయ ఉభయదార్లు, పరిసర గ్రామస్థులు, పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వకరించి స్వామి వారి కృప కటాక్షములకు పాత్రులు కాగలరని ఆలయ ఈవో పట్టేం గురుప్రసాద్ కోరారు.

# తెలుగు ప్రజల సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్తా

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గల్ఫ్‌లోని తెలుగు ప్రజల కష్ట సుఖాలను సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెల్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో దుబాయ్‌లో మూడవ కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యూఏఈలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున భాగస్వాములైయ్యారు. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌లు పాల్గొన్నారు. పవన్ సిద్ధాంతాలు వచ్చి పార్టీలో 20 మంది మహిళలు జనసేనలో చేరారు. వీరికి జనసేన పార్టీ కండువాలు కప్పి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సాదరంగా ఆహ్వానించారు. అలాగే ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దంపతులను గల్ఫ్ జనసేన ప్రతినిధులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో పవన్ కళ్యాణ్ పోషించిన పాత్ర మరువలేనిదన్నారు. దుబాయ్‌లో జనసేన పార్టీ బలంగా వినిపిస్తుందని, మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తుండటం గొప్ప విషయమన్నారు. గల్ఫ్‌లో తెలుగు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో జనసేన నాయకుల కృషిని ఆయన అభినందించారు. గల్ఫ్‌లో తెలుగువాళ్ళ ఇబ్బందులను డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వారిని ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. గల్ఫ్ ఎన్ఆర్ఐలకు అన్ని రకాలా అండగా వుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, తెలంగాణ జనసేన ప్రచార కార్యదర్శి ఆర్కే నాయుడు, గల్ఫ్ జనసేన ఇంచార్జ్ కేసరి త్రిమూర్తులు, కాంచన, శ్రీకాంత్, మొగేళ్ల చంద్ర శేఖర్, బిరదా సూర్య నారాయణ, ఆరణి మదన్, ఆరణి జగన్ పాల్గొన్నారు.



# కరాటేలో చక్రీష్‌కి వెండి పథకం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రేణిగుంట మండలం, కరకంబాడి గ్రామానికి చెందిన కె.చక్రీశ్‌కు అండర్ 11లో జరిగిన కరాటే పోటీల్లో వెండి పథకం లభించింది. ఫస్ట్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ బి2024 పోటీలు స్థానిక ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో జరుగగా చక్రీష్ విజయం సాధించాడు. కాగా ఈయన నారాయణ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నా డు. ఈ సందర్భంగా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.






## జర్నలిస్ట్ ఎమ్మెల్యేకు మీడియా మిత్రులు ఘనస్వాగతం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** బోయకొండ గంగమ్మ అమ్మవారి దర్శనానికి విచ్చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే డా.మురళి మోహన్‌ని గజమాలతో పుంగనూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సలీం, శంకర్ రాజు, మహమ్మద్ సైపుల్లా, కడియాల మహేష్, సతీష్‌కుమార్, మంజునాథ్, కృష్ణ మూర్తి, పురుషోత్తం, కార్తీక్‌లు స్వాగతం పలికారు.

# వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఆకాశదీపం కార్యక్రమం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం 10 వరోజు సాయంత్రం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆకాశ దీప కార్యక్రమాన్ని దేవస్థానం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లోకేష్ రెడ్డి, ఏఈఓ హేమమాలిని. నాగయ్య. సురేష్, ఆలయ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.



# నేర నియంత్రణకే కార్డెన్ సెర్చ్ : డీఎస్పీ చెంచుబాబు

**తడ, మేజర్‌న్యూస్:** నాయుడుపేట డివిజన్ స్థాయిలో నేర నియంత్రణకే కార్డెన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు నాయుడు పేట డిఎస్పి జి చెంచుబాబు అన్నారు. తడ మండలంలో మదీనా కాలనీ నందు ఆదివారం డిఎస్పి జి.చెంచుబాబు ఆధ్వర్యంలో సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ, తడ ఎస్సై కె.కొండప్ప నాయుడు, సూళ్లూరుపేట ఎస్సైలు వేటూరి బ్రహ్మానాయుడు, ఎం వేణు తన పోలీస్ సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అందరు కలిసి ఇంటింటికి వెళ్లి వాహనాలను తనిఖీ చేయడంతో పాటు వాటికి సరైన పత్రాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను వివరాలు ఆరా తీశారు. సరైన పత్రాలు లేని 13 ద్విచక్ర వాహనాలను మరియు 1 ఆటోను స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పి జి.చెంచు బాబు మాట్లాడుతూ తడ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తున్న, గంజాయి మత్తు పదార్థాలను విక్రయాలు సాగిస్తున్న, స్థావరాలను ఏర్పాటు చేసుకున్న, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే తమకు సమాచారం అందించాలని ఆ ప్రాంత వాసులకు సూచించారు, శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని వారిని కోరారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## వృద్ధులకు అన్నదానం



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో ఆదివారం బాలయ్యపల్లి లోని శ్రీ అష్టముఖ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం అర్చకులు ఆంజనేయులు మాధురి కుమారుడైన విక్రాంత్ కృష్ణ జన్మదిన సందర్భంగా వృద్ధులకు భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అర్చకులు ఆంజనేయులు మాధురి ఆధ్వర్యంలో గతంలో కూడా ఈ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాము. పిల్లిల శ్రీనివాసులు. మల్లి నిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు..

## విందూరు కండ్రిగ లో కోడిపందాలు నిర్వహణ.!



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు మండలం విందూరు కండ్రిగ లో కోడిపందాలు విచ్చల విడిగా నిర్వహిస్తున్నారు,చట్ట నిషేధం అయిన జూదాలు సైతం కొనసాగితున్నట్టు స్థానికులు చెబుతున్నారు,గూడూరు రూరల్ పోలీసు సర్కిల్ పరిధిలో జరుగుతున్న ఈ చట్ట వ్యతిరేక కార్యకలాపాలుకు బయటి ప్రాంతాలు వ్యక్తులు,పోకిరీలు, జూదగాళ్ళు వస్తున్నారని దీనితో స్థానిక ప్రజలు,మహిళలు ఇబ్బందులు పడుతున్నారని రూరల్ పోలీసులు ఓ కన్నేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వన భోజనం కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కార్తీక మాసం వన భోజనాలు కార్యక్రమంతో పాటు వివిధ శుభకార్యలకు. పరామర్శలకు బొజ్జల బృందమ్మ. బొజ్జల రిషితా రెడ్డి పాల్గొని పరామర్శించారు.

## శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా తలపా దామోదర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జాతీయ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్తగా శ్రీకాళహస్తి పట్టణ యువకుడు ఉత్సాహవంతుడైన తలపా దామోదర్ రెడ్డి నియామకమయ్యారు. విజయవాడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాలు సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తగా తలప దామోదర్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్తగా ఎన్నికైన దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి. తిరుపతి డిసిసి అధ్యక్షులు బాలగురం బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ కి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పూర్వ వైభవం తీసుకురావడానికి నా వంతు శాయ శక్తులు కృషి చేస్తానని దామోదర్ రెడ్డి తెలిపారు.

## వికలాంగురాలికు వీల్ చైర్ వితరణ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీఎగువ వనదుర్గాపురం గొల్ల ఇండ్లుపుట్టిన తర్వాత అమ్మోరు పోయడం వల్ల గ్రామీణ నడకను కోల్పోయి.మంచానికి పరిమితమైనవేణు 40 సంవత్సరాలు (భార్య, ఇద్దరు పిల్లలు,) ను.,పరామర్శించి, ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో వీల్ చైర్ ను బహుకరించిన.జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న,ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్ కుమార్, నియోజకవర్గ యువజన కార్యదర్శి కోదండన్, మండల కార్యదర్శి ప్రవీణ్, జనసేన పార్టీ నాయకులు రాజేంద్ర బాబు, షణ్ముఖం, దొరసామి రాజు, గుణశేఖర్ రాజు, రామ్మూర్తి, గిరి,జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగర్ మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.



# సచివాలయాలు వద్ద ధర్నా జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం అమ్మపాలెం శాఖ సమావేశం టీ మణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జే తులసి రాజన్. జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు. పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని. ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు రూపాయలు చొప్పున మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సచివాలయాలు వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని. వ్యవసాయ కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పిలుపునివ్వడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు గ్రామాలలో ఒకటిన్నర సెంట్లు పట్టణాలలో ఒక చెంట్లు చొప్పున ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగింది. అన్నారు ఆయా ఇళ్ల స్థలాలు పట్టణాలకు దూరంగా నివాసం యోగం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగింది. అందులో చాలా మంది పేదలకు ఎప్పటి వరకు ఇళ్ల స్థలాలు చూపించలేదు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆనాడు వైసీపీ ప్రభుత్వానికి చెప్పినప్పటికీ లెక్క చేయకుండా ముందుకి వెళ్ళింది. ఆనాడు కాకి లెక్కలతో 32 లక్షలు మందికి పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలు పట్ల శమీ కథ లేదన్నారు. పైగా ఇంటి నిర్మాణానికి లక్ష 80 000 రూపాయలు మాత్రమే ప్రకటించింది అ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేదని నిరుపేదలు ఎవరు కూడా ఇంటిని మనం చేపట్టలేదు అన్నారు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇస్తామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఇంటికి నాలుగు లక్షల రూపాయలు చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది. ఇంటి స్థలాలు కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీను అమలు చేయాలని, సిమెంటు ఇసుక ఇసుక కంకర ఇనుము సామాగ్రి ధరలు పెరిగిపోవడంతో ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు రూపాయలు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని కోరారు. నిరుపేదల ఇల్లు నిర్మాణం కోసం సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయం వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆర్ శ్రీనివాసులు. నరసింహా రావు. రాజయ్య. వినాయక. చంగమ్మ, పెంచలయ్య. రాజేశ్వరి. లక్ష్మి. అనురాధ. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మాదిగల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి మురళి అన్నారు. ఆదివారం స్థానిక బస్టాండు ఆవరణలోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట సమావేశాన్ని నిర్వహించారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అనేక ఆటుపోట్ల మధ్య, దిగ్బంధాల మధ్య సవాళ్లు అన్నింటిని అధిగమించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయపరంగా సముచితమైన తీర్పును సాధించి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాదిగల ఆత్మీయ సమావేశానికి విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఎమ్మార్పీఎస్ పుంగునూరు నియోజకవర్గ కో ఇన్చార్జి వావిళ్ళ శివయ్య మాదిగ విద్యావేత్త డాక్టర్ టి.రఘునాథ్, మాదిగ మండల ఇన్చార్జి జల్లు గిరిబాబు మాట్లాడుతూ రొంపిచెర్ల మండలంలోని మాదిగ పల్లెలో ఉన్న మాదిగలందరూ స్వచ్ఛందంగా కదిలి రావాలని కోరారు. 14 న గురువారం ఉదయం 10 గంటలకు మదనపల్లి పట్టణంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపానికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఇన్చార్జి వై. రామాంజనేయులు, వగ్రి రవి, బండపల్లి రమేష్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంగ నోట్లు తయారు చేసే ముఠా అరెస్ట్



**పుత్తూరు, మేజర్ న్యూస్ :** పుత్తూరు, తిరుపతికి చెందిన దొంగ నోట్లు తయారీ ముఠాను పుత్తూరు పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. డీఎస్పీ రవికుమార్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. తిరుపతి చెర్లోపల్లిలోని తులిప్ రెసిడెన్సీ వద్ద గల ఆర్ రమేష్ తన ఇంటిలోని భార్య ఆర్ సంధ్య, కూతురు నిషా, స్నేహితుడు మునికృష్ణారావు లతో కలిసి దొంగ నోట్లు తయారు చేస్తున్నారు యూట్యూబ్ ఛానల్ ద్వారా దొంగ నోట్లు ఎలా తయారు చేసే విధానాన్ని నేర్చుకొని అందుకు తగిన పరికరాలను సమకూర్చుకున్నారు. మూడు నెలలు పాటు దొంగ నోట్లు తయారు ప్రాక్రిసు చేశారు. తర్వాత గత మూడు నెలల్లో 500 నోట్లను సుమారు 10 లక్షల మేరకు తయారు చేశారు. వీటిని తిరుపతి శ్రీకాళహస్తి, నెల్లూరు, వెంకటగిరి, చిత్తూరులో చలామణి చేశారు. చివరగా పుత్తూరులో పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 192 వంద రూపాయలు నోట్లు కలిగిన కటింగ్ చేయమని 48 సీట్లు 156 ఐదు వందల రూపాయలు నోట్లు కలిగిన కటింగ్ చేయమని 39 సీట్లు కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే నోట్లు తయారుకి అవసరమైన 29 రకాల పరికరాలతో పాటు వోక్స్ వాగన్ కారును స్వాధీనం చేసుకున్నారు. పుత్తూరులోని నిర్మల ప్రొవిజనల్ స్టోర్ యజమాని కె. కుప్పయ్య శెట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అరెస్టు చేసిన నలుగురిని పుత్తూరు కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. ఈ సమావేశంలో సిఐ కెవి సురేంద్ర నాయుడు, ఎస్సై ఓబయ్య, క్రైమ్ డిపార్ట్మెంట్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బోయ ఫెడరేషన్ చైర్మన్‌గా బుజ్జమ్మను తొలగించాలి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** వాల్మీకేతరులైన బుజ్జమ్మను రాష్ట్ర వాల్మీకి/ బోయ ఫెడరేషన్ కు చైర్మన్ గా నియమించినందుకు వాల్మీకి/ బోయలు తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం మధ్యాహ్నం పలమనేరులోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సరాలు తరబడి వాల్మీకుల సమస్యలపై హక్కులపై ఉద్యమాలు ఆందోళనలు కృషి చేసిన వారు ఎందరో ఉండగా ఏ కీలు పాల ఏకిరి సామాజిక వర్గానికి చెందిన కర్నూలు సాహిత్య ఆలూరు కు చెందిన బుజ్జమ్మను రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ గా నియమించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ గా బుజ్జమ్మను తొలగించి వాల్మీకి బోయలను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎల్. భాస్కర్, మాజీ సర్పంచులు నాగరాజు, గంగప్ప, డాక్టర్ సుబ్రహ్మణ్యం, రామచంద్ర నాయుడు, శ్రీనివాసులు, గణపతి, వెంకటరమణ, బాలాజీ, శంకరప్ప, బాలకృష్ణ, ప్రభాకర్, మంజునాథ్, బాలకృష్ణ, నరసింహులు, మునస్వామి, మునికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన రెస్టారెంట్ ప్రారంభం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని పుంగనూరు– మదనపల్లి రోడ్డులోని ఆదివారం ఉదయం నూతనంగా నాగేంద్ర రెస్టారెంట్ ఓనర్ రాందాస్ డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ ను ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ రెస్టారెంట్‌కు వెళ్లి ఓనర్ రామదాసును ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంటవేణు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాలకమండలి ప్రమాణస్వీకారంలో మండల బిజెపి నాయకులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానము పాలకమండలి సభ్యులుగా నియమితులైన భాను ప్రకాష్‌రెడ్డి తిరుపతిలో మహతి ఆడిటోరియంలో ఆత్మీయుల సమావేశం జరిగింది నిత్యం హైందవ సంస్కృతి కోసం పోరాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏ సమస్య వచ్చినా మొదటిగా ప్రశ్నించే గొంతుగా భాను ప్రకాష్ రెడ్డి చేసిన కృషికి ఆ దేవదేవురికి మళ్ళీ సేవ చేయడానికి పాలక మండల సభ్యులుగా నియమితులైన భాను ప్రకాష్ రెడ్డికి అభినందనలు తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నడింపల్లి యువరాజు, పురుషోత్తంరాజు తదితరులు అభినందనలు తెలియజేశారు.